# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 266 పేజీలు - 6 శనివారం 17 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ



- అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ
- ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ
- పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత

**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు16:** సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ సమావేశమయ్యారాయన.తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఉండగా, ముచ్చెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు వస్తామన్నారు అక్కడి వ్యాపారవేత్తలు. రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు.ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా

వివరాలు 2లో



## ఒలింపిక్స్ విజేతలకు దేశ ప్రజల జేజేలు: మోడీ

**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు16:** పారిస్ ఒలింపిక్స్‌తో భారత క్రీడారంగంలో మార్పులు వస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఒలింపిక్స్ క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు. పతకాలు సాధించిన వారిని ప్రధాని మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడారు. ఒలింపిక్స్ విజేతలకు దేశ ప్రజలంతా జేజేలు పలుకుతున్నారని, క్రీడారంగానికి బడ్జెట్ లో ఏటా నిధులు పెంచుతున్నామని, భారత్ లో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఒలింపిక్స్ పతకాలు సాధించాలని ప్రధాని మోడీ తెలిపారు.

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం




**తొలి అక్షరం/శ్రీహరికోట,ఆగస్టు16:** ఎస్ఎస్ఎల్ వి-డి3 ప్రయోగం విజయవంతమైంది. మొత్తం 17 నిమిషాల పాటు ఎస్ఎస్ఎల్వి డి3 ప్రయోగం సాగింది. 175 కిలోల ఇఒఎస్08 ఉప్రగహాన్ని కక్ష్యలోకి వాహన నౌక ప్రవేశ పెట్టింది. విపత్తుల నిర్వహణలో ఇఒఎస్ 08 ఉపగ్రహం సమా చారం ఇవ్వనుంది. ఈ ఉపగ్రహం పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షించనుంది. ఇస్రోకు చెంది యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ తయారు చేశారు.ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్ ఫ్రారెడ్ పేలోడ్ చిత్రాలను ఉపగ్రహం తీయనుంది. విపత్తుల నిర్వహణకు ఈ సమాచారం ఉపయోగ పడుతుందని ఇస్రో చైర్మన్ డిఎస్ సోమనాథ్ తెలిపారు.



## రుణమాఫీ పైన రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు16:** రేవంత్ రెడ్డి చేసిన రుణమాఫీ నిజమైతే నీ నియోజకవర్గం కొడంగల్ కు మీడియాతో కలిసి వెళ్దాం. వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పినా నేను రాజకీయాలను వదిలేస్తా.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ పచ్చిమోసాన్ని మేము ఎండగడతాం. సీఎంకు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్నా.సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళితే రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్బాల్ ఆడుతారు.సగం కూడా రుణమాఫీ చేయకుండా మొత్తం సంపూర్ణంగా రుణమాఫీ చేశామని చెబితే అది సంపూర్ణంగా దిగజారటమే.రుణమాఫీ పచ్చి మోసం, పచ్చి దగా. రైతులను మోసం చేసినందుకు సీఎం పై చీటింగ్ కేసు పెట్టాలె.రేవంత్ రెడ్డి పిచ్చి, పిచ్చి మాటలు మానేయాలి. నువ్వు రైతుల దగ్గరకు పోతే వాళ్లు నీతో చెడుగుడు ఆడుతారు.ఇంత దిగజారుడు ముఖ్యమంత్రి, దివాళా తీసిన ముఖ్యమంత్రిని ఎక్కడ చూడలేదు.రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరిట శతాబ్దపు అతి పెద్ద జోక్ గా దీన్ని చేసేశారు.స్వాతంత్ర భారతంలోనే అతి పెద్ద మోసం కాంగ్రెస్ చేసిన రుణమాఫీ.అన్నదాతలను నిండా ముంచిన రుణమాఫీ.


## నాగార్జునసాగర్‌కు పోటెత్తుతున్న వరద



2లో

## ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు16:** ఎమ్మెల్సీలుగా టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధిస్తూ తీర్పును వెలువరించింది. దీంతో ఎమ్మెల్సీల నియామకంపై ఎట్టకేలకు వివాదానికి తెరపడింది. ఈ మేరకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన ఛాంబర్‌లో వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విప్ బీర్ల ఐలయ్య యాదవ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తాజాగా సర్వోన్నత న్యాయస్థానం స్టే



విధించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే ఉంటుందని జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం స్పష్టం చేసింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించ కుండా అడ్డుకునేలా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకు ంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులకు భంగం కలిగించనట్లే అవుతోం దని, ఖాళీలను భర్తీ చేయడం ప్రభుత్వం కర్తవ్యమని ధర్మాసనం వెల్లడించడంతో కొదండరాం, అలీఖాన్ లైన్‌లకు శాసనమండలి సభ్యులకు ప్రమాణం చేసేందుకు మార్గం సుమగమైంది.

## జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల షెడ్యూల్ విడుదల

**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు16:** భారత ఎన్నికల సంఘం జమ్మూ కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను శుక్రవారం విడుదల చేసింది. జమ్మూకశ్మీర్ లో మూడు దశలలో ఎన్నికలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. జమ్మూకశ్మీర్ లో మొత్తం 90 స్థానాలలో సెప్టెంబర్ 18న 24 స్థానాలకు, 25న 26 స్థానాలకు, అక్టోబర్ 1న 40 స్థానాలకు పోలింగ్ జరుగనున్నది. కాగా హర్యానాలో మొత్తం90 స్థానాలకు అక్టోబర్ 1న పోలింగ్ జరుగనున్నది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 4న ఒకేసారి వెల్లడించనున్నారు.




## త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం తథ్యం:బండి సంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు16:** అతి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ విలీనం కావడం తథ్యమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో కవితకు బెయిల్ వస్తుందని, బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి బండి ంజయ్ శుక్రవారం స్పందించారు. ఆమ్ ఆద్మీ పార్టీని బిజెపిలో విలీనం చేసుకుంటేనే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందా అని బండి ప్రశ్నించారు. బిజెపిని బద్నాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితకు బెయిల్ ఇవ్వాలా? వద్దా? అనేది న్యాయ స్థానం పరిధిలోని అంశమని, కవిత బెయిల్‌కు బీజేపీకి సంబంధమేంటని ప్రశ్నించారు. అయితే అతి త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావడం మాత్రం తథ్యమని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని ఎద్దేవా చేసిన బండి సంజయ్ ప్రజలు




తిరస్కరించిన ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ తమకు లేదని అన్నారు. బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తహతహలాడుతోందని బండి సంజయ్ పేర్కొన్నారు. పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే అతి త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం కావడం ఖాయమని అన్నారు. త్వరలో రాజ్యసభ ఎన్నికలొస్తున్నందున కవితను కాంగ్రెస్ పక్షాన రాజ్యసభకు పంపినా ఆశ్చర్యపోనక్కర్లేదని బండి సంజయ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కాళేశ్వరం సహా అనేక అంశాల్లో వేల కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ కెసిఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపాలని ఆయన సవాల్ చేశారు. కెసిఆర్ కుటుంబ ఆస్తులను జప్తు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దాగుడుమూతలాడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్ల విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యుంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాధి అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

# నాగార్జునసాగర్‌కు పోటెత్తుతున్న వరద



**తొలి అక్షరం/నల్గొండ,ఆగస్టు16:** ఎగువ నుంచి భారీగా వస్తున్న వరదనీటితో నాగార్జునసాగర్ డ్యామ్ నిండింది. అంతేకాదు జలాశయంలోని నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. దీంతో ఎగువ నుంచి వస్తున్న నీటిని అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యామ్ 4 క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం డ్యామ్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో రెండూ 79,528 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 590 అడుగుల వద్ద కొనసాగుతోంది. పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.50 టిఎంసిలు కాగా ప్రస్తుత నిల్వ 312 టిఎంసిలుగా ఉంది.

# రాహుల్ గాంధీ పౌరసత్వాన్ని సవాల్ చేసి సుబ్రమణ్యన్ స్వామి పిల్

**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు16:** బిజెపి నేత సుబ్రమణ్యన్ స్వామి శుక్రవారం ఢిల్లీ హైకోర్టులో సంచలనాత్మక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్) దాఖలు చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆయన రాసిన లేఖపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలని హెూం శాఖకు ఆదేశించేలా హైకోర్టును కోరారు. తన తరఫున న్యాయవాది సత్య సభర్వాల్ పిల్ దాఖలు చేసినట్లు ఆయన ఎక్స్ వేదిక లో ప్రకటించారు. విదేశీ పౌరసత్వం అంశంపై రాహుల్ గాంధీని హెూం శాఖ ఎందుకు విచారించడంలేదన్న ప్రశ్నను ఆయన తాజాగా లేవనెత్తారు.యూకెలో బ్యాకప్స్ లిమిటెడ్ పేరుతో ఉన్న కంపెనీలో డైరక్టర్ గా రాహుల్ గాంధీ ఉన్నారని, అందులో బ్రిటిష్ జాతీయుడిగా పేర్కొన్నారని సుబ్రమణ్యస్వామి తెలిపారు. రెండు దేశాల పౌరసత్వాలను ఏక కాలంలో కలిగి ఉండటం అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 9తో పాటు భారత పౌరసత్వ చట్టం 1955 కింద ఉల్లంఘన కిందికే వస్తుందని సుబ్రమణ్యన్ స్వామి తన లేఖలో పేర్కొన్నారు.



# సీఎం రేవంత్‌తో అభిషేక్ మనుసింఘ్వీ భేటీ



**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు16:** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి. ఇరువురు మధ్య దాదాపు పావుగంట సేపు మాట్లాడినట్టు తెలుస్తోంది. వివిధ అంశాలపై చర్చించినట్టు తెలుస్తోంది. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్విని కాంగ్రెస్ హైకమాండ్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి ఒక సీటు ఉంది.గతంలో బీఆర్‌ఎస్‌లోవున్న కె కేశవరావు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్‌కి వచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాజ్యసభ సీటుకు ఉపఎన్నిక అనివార్యమైంది. కేకే ప్లేస్‌లో అభిషేక్ మనుసింఘ్వీకి పెద్దల సభకు పంపించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. ఆయనకు టికెట్ ఓకే చేసింది కూడా. సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారు అభిషేక్ మనుసింఘ్వీ. 2001 నుంచి పార్టీ అధికార ప్రతినిధిగా పని చేస్తున్నారు. రెండుసార్లు పెద్దల సభకు ఎన్నికయ్యారు. అయితే ఈ ఏడాది మొదట్లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఆయన అనుభవాన్ని గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు, మనుసింఘ్వీని రాజ్యసభకు పంపాలని నిర్ణయించు కుంది. ఈనెల 21న రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగనుంది. 27న నామినేషన్ ఉప సంహరణ ప్రక్రియకు గడువు ఉంది. సెప్టెంబర్ మూడున పోలింగ్ జరగనుంది.. అదే రోజు ఫలితాలు వెల్లడికానున్నాయి.

# క్షమాపణ చెప్పాల్సింది ఇక్కడ కాదు కేటీఆర్.. మంత్రి కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు16:** సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా కేటీఆర్ క్షమాపణ చెప్పినంత మాత్రాన ప్రాయశ్చిత్తం కాదని మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ మహిళా సమాజానికి కేటీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బ్రేక్ డ్యాన్సులకు అలవాటుపడిన వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. కాగా, మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ చేసిన కామెంట్లను రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించారు. అంతేకాదు.. కేటీఆర్ కామెంట్లను తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని విచారణకు ఆదేశించింది.కేటీఆర్ కామెంట్లు తెలంగాణ మహిళలను అగౌరవపరిచేలా, కించపరిచేలా ఉన్నాయని మహిళా కమిషన్ పేర్కొంది. 24న విచారణకు హాజరు కావాలంటూ శుక్రవారం నోటీసులు జారీ చేసింది. దీంతో "నిన్న పార్టీ సమావేశంలో యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల మా మహిళా సోదరీ మణులకు మనస్తాపం కలిగితే, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను.. నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు" అని సోషల్ మీడియాలో(ఎక్స్) కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు.




# ఏపీ ప్రభుత్వం పెద్ద మనసు..

## వయనాడ్ బాధితులకు రూ.10 కోట్ల సాయం

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు16:** వయనాడ్ బాధితులకు మేమున్నాం అంటూ ఏపీ సర్కార్ ముందుకు వచ్చింది. కేరళ వయనాడ్ బాధిత కుటుంబాల కోసం ఏకంగా రూ.10కోట్ల విరాళాన్ని అందజేసేందుకు సీఎం చంద్రబాబుసర్కార్ నిర్ణయించింది.ఈ మొత్తాన్ని ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కేరళ సీఎం సహాయనిధికి శుక్రవారం అందజేసింది.వయనాడ్‌లోజులై 30న కొండ చరియలు విరిగిపడిన ఘటనలో సుమారు 400 మందికి పైగా ప్రజలు మరణించగా.. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. బాధితులంతా సర్వస్వం కోల్పోయారు. వారికి అండగా నిలవడానికి స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని కేరళ ప్రభుత్వం కోరింది. బాధిత కుటుంబాలకు సాయం చేయడానికి ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ నేతలు, కంపెనీల అధినేతలు, ప్రముఖులు, సామాన్యులు ముందుకువచ్చారు.

**అండగా టాలీవుడ్..** వయనాడ్ బాధితులను ఆదుకునేందుకు టాలీవుడ్ నుంచి యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ రూ.2 కోట్లు, మెగా స్టార్ చిరంజీవి ఆయన కుమారుడు రాంచరణ్ రూ.కోటి, అల్లు అర్జున్ రూ.25 లక్షలు, రష్మిక మందన్నా రూ.10 లక్షల చొప్పున విరాళాలు అందించారు. సీనియర్ నటులు సుహాసిని, శ్రీప్రియ, కుష్బూ, మీనా, కళ్యాణి ప్రియదర్శన్, లిస్సి లక్ష్మి, శోభన రూ. కోటి చెక్కును కేరళ సీఎం పినరయి విజయన్‌కి అందించారు. తమిళనాడు సర్కార్ రూ. 5 కోట్లు ఆ రాష్ట్ర సీఎం సహాయనిధికి అందజేసింది. అదానీ గ్రూప్ సంస్థ తమ కంపెనీ తరఫున రూ.5 కోట్ల సాయాన్ని సహాయనిధికి అందజేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్పీ గ్రూప్ రవి పిళ్లై, లులు ఛైర్మన్ యూసఫ్ అలీ, కల్యాణ్ జువెలర్స్ ఛైర్మన్ కల్యాణరామన్‌లు కూడా ఒక్కొక్కరు రూ.5 కోట్లచొప్పున విరాళాలను అందించారు.

**ప్రముఖులు ఇలా..** కేరళ స్టేట్ ఫైనాన్షియల్ ఎంటర్‌ప్రైజెస్ సహాయనిధికి రూ.5 కోట్లు, కెనరా బ్యాంక్ కూడా సీఎండీఆర్‌ఎఫ్‌కు రూ.5 కోట్లు ఇచ్చింది. కేరళ మినరల్స్ అండ్ మెటల్స్ లిమిటెడ్ ( రూ. 50 లక్షలు, కేరళ స్టేట్ ఉమెన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ. 30 లక్షలు, నటుడు విక్రమ్ రూ. 20 లక్షలు, దలైలామా ట్రస్ట్ రూ. 11 లక్షలు, శోభనా జార్జ్, ఛైర్‌పర్సన్, ఔషధి (ఆయుర్వేద ఔషధాల తయారీదారు) రూ. 10 లక్షల చొప్పున విరాళాలు అందించాయి. ఇలా తోచిన విధంగా సాయం చేస్తూ వయనాడ్ బాధితులకు మేమున్నాం అనే భరోసా కల్పిస్తున్నారు.



# రేవంత్ రెడ్డి త్వరలో అమెరికా అధ్యక్షుడు కాబోతున్నారు





**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు16:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో అమెరికా అధ్యక్షుడు కాబోతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాబోతుందని, కెసిఆర్ గవర్నర్, కెటిఆర్ కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కౌంటర్ ఇచ్చారు. బిఆర్ఎస్ విలీనమంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చెప్పినటువంటి స్టోరీలు తాను కూడా చాలా చెప్పగలనన్నారు. 'రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడు. మనోడు అమెరికా అధ్యక్షుడు అవుతాడని మొన్ననే కేజీఎఫ్‌లో ఏదో మీటింగ్ పెట్టి ఆయనెవరో చెప్పారు కదా ఈయనే అవుతాడేమో మరి. ట్రంప్ సరిపోవడం లేదని.. రేవంత్‌ను పిలుస్తున్నారేమో' అని వ్యంగ్యంగా అన్నారు.

# దమ్ముంటే రాజీనామా చెయ్.. నగరంలో హరీశ్ రావుపై ఫ్లెక్సీల కలకలం





**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు16:** హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై ఫ్లెక్సీలు కలకలం రేపాయి. రైతు రుణమాఫీ ఫైనల్ ఫేజ్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేళ ఎమ్మెల్యే హరీశ్ రావు టార్గెట్‌గా సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. గడువులోపే రుణమాఫీ చేశామని, చీము, నెత్తురు ఉంటే హరీశ్ రావు రాజీనామా చేయాలని సవాల్ విసిరారు.కాగా సీఎం మాట్లాడిన తర్వాత రాత్రికి రాత్రే నగరంలో మైనంపల్లి అభిమానుల పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి హరీశ్ రావు రాజీనామాకు డిమాండ్ చేశారు. దమ్ముంటే రాజీనామా చెయ్.. రుణ మాఫీ అయి పోయే..నీ రాజీనామా ఏడ బోయే.. అగ్గిపెట్ట హరీశ్ రావు అని రాసి ఉన్న ఫ్లెక్సీ లను సికింద్రాబాద్, ప్యాట్నీ, ప్యారడైజ్, రసూల్ పుర, బేగంపేట్, పంజాగుట్ట సహా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. కాగా సీఎం సవాల్‌పై స్పందించిన బీఆర్ఎస్ నేత హరీష్‌రావు రుణమాఫీ సక్రమంగా చేయలేదని ఆరోపణలు చేశారు.

## విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు16:** విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని గుదిమల్ల పాఠశాల ఉపాధ్యాయులు ధరావత్ రాములు అన్నారు.శుక్రవారం తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి,తిరుమలాయపాలెం గ్రామ నివాసి,ఖమ్మం రూరల్ మండలములని ఎం పి పి ఎస్ గుది మళ్ళ పాఠశాలలో సెకండరో గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పని చేయుచున్న ధరావత్ రాములు (రామన్న) వారి నాన్న జ్ఞాపకారము గత సంవత్సరం పదో తరగతిలో అత్యధిక జిపిఏ సాధించిన విద్యార్థినిలకు నగదు రూపంలో షీల్డులను బహుమతిగా ప్రదానం చేయుట జరిగింది.దివంగత ధరావత్ గోలియా జ్ఞాపకారముగా మొదటి బహుమతి రూ.6116 లు షీల్డు బదావల్ భవ్యశ్రీ కు రెండో బహుమతి రూ.4116 లు షీల్డు మద్దినేని సాయి చరణ్య కు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భముగా ధరావత్ రాములు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఈ ఉన్నత పాఠశాలలో అత్యధిక జి పిఏ సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపిన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయకుమారి,పాఠశాల ఉపాధ్యాయలు రాములు కి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపిన్నారు.ఈ కార్యక్రమములో రాములు తల్లి జానకి వారి కుమారుల ధరావత్,యశ్వంత్ కృష్ణ,ధరావత్ వంశీకృష్ణలు పాల్గోన్నారు.

## దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా ఉప్పలయ్యకు చాలుతో సన్మానం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు16:** మండలం లోని జయపురం గ్రామానికి చెందిన మందుల ఉప్పలయ్య కు దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా ఉప్పలయ్య కు శుభాకాంక్షలు తెలిపిన సాలతో సత్కరించి తన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆయన వెంట వివిధ కుల సంఘాల నాయకులు,కాంగ్రెస్ నాయకులు గుండల భిక్షం,దోమల యాదగిరి,గాడి పెళ్లి శ్రీను, మధుకర్ రెడ్డి,ఉపేందర్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవలు

**- డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌కు ఘనసన్మానం**

**తొలి అక్షరం/నర్సంపేట,ఆగస్టు16:** హైదరాబాద్ లోని చిక్కడపల్లి కల్లు కాంపౌండ్ ఎదురుగా బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్ర వారం జరిగిన దళిత బహుజన విప్లవ వీరుడు స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవ సభన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సమక్షంలో బాలగోని బాలరాజు గౌడ్,అయిలి వెంకన్న గౌడ్,ఎలికట్టి విజయ్ కుమార్ లు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్,ముదిరాజ్ ను శాలువా కప్పి సన్మానించారు.ఈ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయం తి ఉత్సవ సభ కార్యక్రమంలో బీసీ సంఘం గౌడ కుల సంఘ నాయకులతో పాటు బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుపయోగములో హరిపిరాల గ్రంథాలయం

**- అంగట్లో అన్ని ఉన్న అల్లుడీ నోట్లో శని అన్నట్లుగా హరిపిరాల గ్రంథాలయం - గ్రంథాలయం నిండా బుక్స్ ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు16:** తొర్రూర్ మండలంలోని అరిపిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఎప్పుడు చూసినా దాని యొక్క తలుపులు మూసి ఉంచుతూ ఆ గ్రంథాలయాన్ని ఉపయోగంలో లేకుండా గవర్నమెంట్ నిధులు సమకూర్చకుండా పోవడం గమనార్హం అని ఎమ్మార్పీఎస్ తొర్రూర్ మండల అధ్యక్షులు తలారి అశోక్ ఒక ప్రకటనలో




తెలియజేశారు. గ్రామపంచాయతీ లో గల ఇంటి పన్ను వసూల్లో గ్రంథాలయపు పన్ను అని ప్రత్యేకంగా వసూలు చేస్తూ ఉన్న గ్రంథాలయాన్ని ఉపయోగంలోకి తీసుకు రాకపోవడం బాధాకరంగా ఉంటుంది.గ్రామంలో అనేకమంది విద్యార్థులు అనేకమంది యువకులు అనేక మంది పాఠకులు ఉన్నారు.చదువుకోడానికి ఆఫీస్ ఉండి ఫర్నిచర్ ఉండి పుస్తకాలు ఉండి దానినీ ఉపయోగం లోనికి తీసుకు రాకపోవడం కారణం అర్థం కావట్లేదు ఇకనైనా ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ అధికారులు స్పెషల్ ఆఫీసర్లు అందరూ ఆలోచన చేసి గ్రంథాలయాన్ని ఉపయోగం లోనికి తీసుకువచ్చి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్నటువంటి ప్రతి విద్యార్థికి యువకులకు అందుబాటులో ఉంచాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయాలి

**- కేజీ కేఎస్ మండల నాయకులు గుండాగాని వెంకన్న గౌడ్**



**తొలి అక్షరం/ నర్సింహులపేట, ఆగస్టు16:** రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులను సమస్యలను గుర్తించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీ వేసి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు గుండా గాని వెంకన్న గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ గీత వృత్తి ప్రమాదకరమైనది అని సేఫ్టీ మొక్కుల ఇంకేం పెంచే ఎక్కువ సంఖ్యలో వృత్తిలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరిని ప్రతి సొసైటీని ఎంపిక చేసుకొని సేఫ్టీ మూకులు ఇవ్వాలని దానితో పాటు తాటి వనాలు లేకపోవడంతో కొన్ని మైళ్ళ దూరం నడవవలసి వస్తున్నాయి అని శ్రమ ఎక్కువవుతుంది కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సహచర మంత్రివర్యులతో మాట్లాడి ముఖ్యమంత్రిగా ని ఒప్పించి గీత కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రతి సొసైటీని రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని అనుభవం కలిగిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం నమోదు ఎక్సైజ్ శాఖ అధికారులు ఇవ్వాలని వారు కోరారు. గ్రామాలలో తాటి ఈత పరిశ్రమలు ఏర్పాటు చేసి బెల్ట్ షాప్ లను బంద్ చేయాలని చెరువు కట్టలు ప్రభుత్వ భూములలో మరియు తాటి ఈత వనాలు నాటాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దోమల యాదగిరి గౌడ్,గాడి పెల్లి శ్రీనివాస్ గౌడ్,చిర్ర సతీష్ గౌడ్,డోనికిన ఉపేందర్ గౌడ్, గాడిపల్లి నాగముని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జయంతి సందర్భంగా అన్నదానం చేసిన నిర్వాకులు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు16:** మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు.మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు జయంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వేడుకలు నిర్వహించారు.జయంతి వేడుకల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ....బిఏఎంఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు.2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా 13రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు.పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు.తొర్రూర్ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ సివిల్ కోర్టు గిరిజన తండాలకు మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు. ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ట్రస్ట్ సభ్యులు వల్లపు రాజు,మిట్టకోలన్ లక్ష్మణ్,ఇట్టే సోమిరెడ్డి,అశోక్ రెడ్డి, శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**తొలి అక్షరం/ నర్సింహులపేట,ఆగస్టు16:** శివాలయం అర్చకులు దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం వరలక్ష్మి దేవి నామస్మరణతో మార్మోగింది. ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు.ఉదయం 8 గంటలకు నిత్యకల్యాణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక వేదికపై సత్యదేవుడు,అనంతలక్ష్మి అమ్మవారిని,మరో వేదికపై వరలక్ష్మి దేవిని కొలువుదీర్చి శివాలయంప్రధానార్చకుడు దేవేందర్ శర్మఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం మహిళలతో అమ్మవారి అష్టోత్తర శతనామ పూజలు ఆచరింపజేశారు.అనంతరం పండితులు వరలక్ష్మిదేవి వ్రతకథను చదివి వినిపించారు.30 మంది మహిళలతో నిర్వహించిన ఈ సామూహిక వరలక్ష్మి శ్రావణ శుక్రవారం వ్రతాలకు మహిళలకు అమ్మవారి రాగిరూపు,స్వామివారి గోధుమరవ్వ ప్రసాదం, అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామిదేవస్థానం అర్చకులు నందనా చార్యులు,రాంబాబు,మహిళలు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన బీజేపీ నాయకులు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు16:** నేడు తొర్రూర్ పట్టణ కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ...మాజీ ప్రధాని భారతరత్న పద్మవిభూషణ్ ఉత్తమ పార్లమెంటేరియన్ నవ భారత నిర్మాత వ్యాఖ్యాత సుకవి రచయిత పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన మహనీయుడు అటల్ బిహారీ వాజపేయి అని స్వర్ణ చతుర్భుజితో లక్షలాది కిలోమీటర్ల రహదారులకు అంకురార్పణ చేసిన మహోన్నత వ్యక్తి అని,సర్వ శిక్ష అభియాన్ తో విద్యారంగంలో చెరగని ముద్రవేసిన మహానేత వాజ్ పేయి అని కొనియాడారు.గ్రామాల్లో గ్రామీణ సథక్ యోజన పథకం కింద ధేశంలో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్లు రహదారులు నిర్మాణం చేశారని,మన ధేశంలో టెలీ కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఇంటర్నెట్ సెల్ ఫోన్ ను పరిచయం చేసింది వాజ్ పాయ్ అని తెలిపారు.పోఖ్రాన్ లో అణు పరీక్షలు చేపట్టి భారత శాస్త్రవేత్తలు సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వాజ్ పాయ్ అని తెలిపారు.బీజేపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు గా అద్వానీ జోషి మోడీ వంటి అనేక మంది నేతలను తయారు చేసిన వాజ్ పాయ్ రాజకీయ భీష్మునిగా అభివర్ణించే వాజపేయి వేలాది మంది ముందు పార్లమెంటులోనూ కవితాత్మకంగా జనరంజకంగా పలు విషయాలు ప్రస్తావిస్తూ ప్రసంగించే వారిని బ్రహ్మచారిగా ఉండిపోయిన బీజేపీ కురువృద్ధుడు మంచి కవిగానూ కీర్తి సంపాదించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేవైఎం రాష్ట్ర జిల్లా మండల శక్తి కేంద్రం ఇంచార్జీలు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,సినీ నటుడు కిన్నెర యాదగిరి,పైండ్ల రాజేష్,గడల శేఖర్, కాగు నవీన్,రాయపురం రాజకుమార్,ఛలపతీ రాజ్, నూకల నవీన్,శీలం శ్రీనాథ్,విజయ్ కుమార్,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ,శ్రీనివాస్,చారి నాగేష్, సాయి,శ్రీనివాస్,భాస్కరా చారిలు పాల్గొన్నారు.

## పైసలు వసూలు చేసి రెండు సంవత్సరాలైనా ప్రజలకు మాత్రం కార్డులు ఇవ్వలే

**- 175 మంది దగ్గర 350 నుంచి 400 వరకు వసూలు - మా పైసలు మాకు ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ చుట్టు ప్రదక్షిణలు - చోద్యం చూస్తున్న అధికారులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు16:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం లోని రామన్నగూడెం గ్రామంలో మినరల్ వాటర్ కార్డులు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల క్రితం 175 మంది దగ్గర 350 నుంచి 400 వరకు డబ్బులు వసూలు చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రామన్నగూడెం గ్రామంలో డబ్బులు ఇచ్చిన ప్రజలు కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.డబ్బులు తీసుకొని రెండు సంవత్సరాలు అయినా కార్డులు వారికి అందలేదు ఇస్తే కార్డులైన మాకు ఇవ్వండి లేదంటే వసూలు చేసిన డబ్బులు అందరికీ పంచాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు స్పందించి డబ్బులు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు అధికారులను కోరారు.**పంచాయతీ కార్యదర్శి సాయిరెడ్డి వివరణ:** అడగగా రామన్నగూడెం గ్రామంలో మినరల్ వాటర్ కార్డులు ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి రెండు సంవత్సరాలైనా కార్డులు మాకు ఇవ్వలేదని గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రతిరోజు వచ్చి అడుగుతున్నారు.ఎవరు వసూలు చేశారో తెలుసుకొని ప్రజలకు కార్డులైన ఇప్పిస్తా లేదంటే ఎవరి పైసలు వారికి ఇప్పించేలా చూస్తాను అని వివరణ ఇచ్చారు.



## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు16:** మండల కేంద్రం లో ఆలయంలో శ్రావణ సందడి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాలు కన్నుల పండువగా సాగాయి.శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండవ శుక్రవారం రోజున ఏటా ఈ ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలో కొలువుదీరిన దేవత మూర్తులకు విశేష పూజలు జరిపిన అనంతరం సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో మహిళలు పాల్గొన్నారు. హరిద్ర గణపతిని గౌరీదేవిని ఆర్చించి కోరిన కోర్కెలు ఈడేర్చే వరలక్ష్మి అమ్మవారిని శ్రీ సూక్త విధానంలో కొలిచారు.సౌభాగ్యాన్ని ప్రసాదిస్తూ తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలంటూ అమ్మవారిని వేడుకున్నారు.కథ విని వాయి నాలు ఇచ్చిపుచ్చుకున్నారు.సకల దేవత స్వరూపమైన గోమాతకు కూడా పూజలు జరిపి ఆహారం అందించారు.వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి,శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు శేష పవనా చార్యులు,కిషన్,గన్ను సత్యం, వరప్రసాద్ శర్మ,సహజల్ యోధన్ శాస్త్రిలు పాల్గొన్నారు.ం

## ప్రమాదవశాత్తు ఆటో నుంచి జారిపడి లింగగిరికి చెందిన వ్యక్తి మృతి



**తొలి అక్షరం/ చెన్నారావుపేట, ఆగస్టు16:** మండల కేంద్రంలోని లింగగిరి గ్రామానికి చెందిన మంద మల్లయ్య గౌడ్ ప్రమాదవ శాత్తు ఆటో నుండి నెక్కొండ మరియు గూడూర్ హైవేలో గల లింగగిరి శివారు జనగలబంధ మోరి కాలువ వద్ద ప్రమా దవశాత్తు ఆటో నుండి జారిపడి మృతి చెందడం జరిగింది.వివరాల్లోకి వెళ్తే మంద మల్లయ్య బతుకుదెరువు కోసం వరంగల్ కి వెళ్లి డైలీ లేబర్ గాపని చేస్తూ కుటుం బాన్ని పోషించుకునేవాడు అయితే శుక్రవారం యధావిధిగా పని నిమిత్తం బయలుదేరిన మల్లయ్య గౌడ్ ప్రమాదవ శాత్తు ఆటో నుంచి జారిపడి తలకు తీవ్ర గాయాలు అవ్వడం జరిగింది.అయితే మల్లయ్య కుటుంబ సభ్యులు హుటాహు టిన జిల్లా ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నప్పటికీ మల్లయ్య పరిస్థితి విషమంగా మారి చికిత్స అందుతున్న సమయంలోనే మృతి చెందినట్లు వైద్యు లు నిర్ధారించారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు బోరుణ విలపిస్తూ ఉండడం తో ఆస్పత్రిలో అందరిని కలచి వేసింది.

## తాహసిల్దార్ నాగరాజునీ సన్మానించిన నాయకులు



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు16:** మండల తహసిల్దార్ సిహెచ్.నాగరాజుకు 78స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బండి రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ బత్తిని జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వయో వృద్ధుల ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి సీనియర్ వైద్యులు డా. పాలడుగు కిరణ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు16:** తొర్రూర్ పట్టణం లోని లయన్స్ భవన్ నేడు వయో వృద్ధుల ఆరోగ్య శిభిరం నిర్వహించనున్నట్లు తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి సీనియర్ వైద్యులు డా. పాలడుగు కిరణ్ కుమార్ శు క్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...60 సం.ల పై బడిన వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులు ఉచితంగా అందిస్తామని అన్నారు.ఈ అవకాశాన్ని డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

### - ఆగస్టు 22న చలో హైదరాబాద్ పోదాం
### - సిపిఐ,ఎంఎల్ మాస్ లైన్ పిలుపు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు16:** ఈ దేశంలో మనిషి బతకాలంటే తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు,కట్టుకోవడానికి బట్ట లు కావాలి. కానీ ఈ అన్నింటికీ ఆధారం ఒక్కటే అది రేషన్ కార్డు.ఆ రేషన్ కార్డు లేకపోతే ఉండడానికి ఇల్లు రాదు. తినడానికి తిండి రాదు ఈ అన్ని కావాలంటే ఆగస్టు 22 చలో హైదరాబాద్ పోదామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు.శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరుడు రాయల వెంకట నారాయణ భవనం పిండిప్రోలు గ్రామంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ మండల నాయకుడు తుపాకుల



నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బందెల వెంకయ్య మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తో పాటు ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పరిరక్షణ గ్యారెంటీ కూడా అమలు చేయాలని అన్నారు.ఈ రాష్ట్రంలో ప్రజల సమస్యలు తీరాలంటే ప్రజా పోరాటాల మార్గమని పోరాటాలు చేయనిదే ఏదైనా సాధించలేమని అన్నారు ఆగస్టు 24 న హైదరాబాదు ఆర్టీసీ క్రాస్ రోడ్ నుండి ఇందిరా పార్క్ వరకు జరిగే ప్రదర్శన ధర్నాను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా గోడ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు,తిమ్మిడి హనుమ ంతరావు,మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు,డివిజన్ నాయకులు పులిగుజ్జు వెంకటస్వామి,ఎడ్లపల్లి నవీన్,బానోతు శంకర్,గొడుగు విజయ్,గోకినపల్లి సరోజిని,కలపాల జయమ్మ,నామ అప్పారావు,ఆరెంపల వెంకన్న,పుసులూరి పుల్లయ్య, మీగడ సత్యంలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమాన్ని ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు

### - కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమై హరీష్ రావుతో తప్పుడు వ్యాఖ్యలు చేయిస్తున్నారు - కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఎంతో చేశాం
### - ఈ ఐదేళ్లలో ఆదర్శంగా నిలుపుతాం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు16:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9నెలలే కావస్తున్నా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో ముందుకెళుతున్నామని.గతంలో బీఆర్ ఎస్ పదేళ్ళ రాష్ట్రాన్ని పాలించి ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విమర్శించారు.శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి ఆమె క్యాంప్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల రుణమాఫీ ని అమలు చేశామని మహాలక్ష్మి, రైతు భరోసా,గృహ జ్యోతి తదితర ఆరు గ్యారెంటీల ద్వారా పేదలకు లబ్ధి కలిగిస్తున్నామని అన్నారు. రూ.వేలాది కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

**హరీష్‌కు లెక్కలు తెలియవేమో:**



సీతారామ ప్రాజెక్ట్ ను 90శాతం తామే పూర్తి చేశామని హరీష్ రావు అంటున్నారని రూ.19 వేల కోట్ల వ్యయ ప్రణాళికలో ఆ ప్రభుత్వం కేవలం రూ.7వేల కోట్లే వెచ్చించిందని ఎంపీ రఘురామిరెడ్డి తెలిపారు.వారు 39 శాతమే కట్టించారనే కనీస జ్ఞానం లేకుండా పోయిందని,గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ కు లెక్కలు కూడా తెలియవా? అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితమయ్యారని, హరీష్ రావు ద్వారా తప్పుడు విమర్శలు చేయిస్తున్నారని తెలిపారు.రైతులందరి రుణాలు మాఫీ చేసిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు సిసలైన రైతు బంధువు, రైతు మిత్రుడు అని ఎంపీ కొనియాడారు.

**కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు రీ ఆర్గనైజేషన్ కింద నిధులు ఇవ్వాల్సి ఉండగా దానిని కేంద్రం విస్మరించింది అని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. నిర్మలా సీతారామన్ రీ ఆర్గనైజేషన్ స్కీం కింద వివిధ నిధులను ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే ప్రకటించి.. మనకు అన్యాయం చేశారని తెలిపారు. ఎంపీ రఘురాం రెడ్డిని.. ఘనంగా సత్కరించారు.రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, సీనియర్ నాయకులు మట్టా దయానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొప్పుల చంద్రశేఖర్,ఉడతనేని అప్పారావు,చల్లగుళ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో కూచిపూడి నృత్యం ప్రదర్శించిన ఎనమాల


### - ఐవీకి అభినందనలు తెలియజేసిన అభ్యాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ కేతిరెడ్డి నరేష్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),ఆగస్టు16:** మాస్టర్ రాజేందర్ గదగ్గర డాన్స్ నేర్చుకుని అయోధ్యలో జరిగినటువంటి కాంపిటీషన్లో పాల్గొని అద్భుతమైన ప్రదర్శన చేయడం జరిగింది.అభ్యాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్ సుమలత ఇంచార్జ్ సింధు విద్యార్థిని అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం అయోధ్యలోని దువ్వ రేవతి, నాగేందర్ యాదవ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి సర్టిఫికెట్ తో పాటు బహుమతి పొందడం జరిగింది.తల్లిదండ్రులు రాకేష్ రాధిక ఎనమాల వారి కూతుర్ని ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లడం సంతోషమని కరస్పాండెంట్ నరేష్ రెడ్డి అభినందించారు.విద్యార్థుల్లో ఒక్కొక్కరి లో తమ ప్రతిభను గుర్తించి ముందుకు తీసుకెళ్లి విద్యతో పాటు ఇతర నైపుణ్యాలను గుర్తించి విద్యార్థులు ప్రోత్సహించాలని స్కూల్ ఇంచార్జ్ సింధు కి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలియజేసి సంతోషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, వెన్నెల, జ్యోతి,చంద్రశేఖర్,ప్రసన్న లక్ష్మి,రిజ్వాన,స్వాతి, మౌనిక,రాధిక,ప్రవళిక,రజినీ,పూజా,సంతోషా,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు16:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇంగ్లీష్ (ఆంగ్లం)ఉపాధ్యాయురాలు లావణ్య సుబ్లేడు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుండగా దేవులపల్లి పిట్టల,పుల్లయ్య (ముదిరాజ్) అనే గ్రామస్తుడు రోడ్డుపై రెండు కాళ్లు లేకుండా కూర్చొని



(డేక్కుంటూ) వస్తుండటం గమనించిన ఉపాధ్యాయురాలు అతనితో మాట్లాడి పూర్తి విషయాలు తెలుసుకుంది.నేను వికలాంగుడనై అనాధగా జీవిస్తున్నానని చెప్పిన వెంటనే స్పందించిన ఉపాధ్యాయురాలు కుటుంబ సభ్యులు, శ్రేష్ట, అభిషేక్, దెబ్బోరా, సునీత,ఓడి విరోనిక (నికిత) జాయ్యసి, ఏ ఓ ఎఫ్ మినిస్ట్రీస్ (తండ్రి) బిషఫ్ హైదరాబాద్ కేకే జోసెఫ్ రాజు క్రైస్తవ బోధకుని తో ప్రార్థన చేయించి వికలాంగుడైన పుల్లయ్యకు పదిహేను వేల రూపాయల విలువగల మూడు చక్రాల రిక్షాను (ట్రైసైకిల్)ను విరాళంగా అందజేశారు.మూడు చక్రాల రిక్షాను ఉచితంగా అందించినందుకు గ్రామ ప్రజలు ఉపాధ్యాయురాలిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు పోలుపొంగు సంజీవయ్య,భూక్య వీరన్న,మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ,మాజీ ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య,మాజీ వార్డు నెంబర్ గుంజ ఎలమంద,పోలే పొంగు బాలరాజు,శాంతమ్మ, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు బందుని విజయవంతం చేయండి

### బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే మారణకాండకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు16:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తొర్రూర్ పట్టణంలో హిందూ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాడుల్లో మరణించిన హిందువులకు నివలర్పించారు. తొర్రూర్ పట్టణంలో ర్యాలీని గాంధీ సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద ఇరవై నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... బంగ్లాదేశ్లో మైనార్టీగా ఉన్న హిందువులపై మూకుమ్మడి దాడులు చేస్తూ హిందువుల మరణాలను సృష్టించారని అన్నారు.హిందువుల ఐక్యత చాటాల్సిన అవసరం ఏర్పడిందని వారు అన్నారు.హిందూ ఐక్య వేదిక పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా బందులో భాగంగా నేడు వ్యాపార సంస్థలు హోటల్లు బంధువులు పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కస్తూరి పులేందర్, వివిధ సంఘాల బాధ్యులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్,బాధ్యులు తోట శ్రీనివాస్, రాంబాబు,పస్తం సాంబ,తుర్పాటి వెంకటేశ్వర్లు, తూర్పాటి మెండిస్,అలిషేరు రవి,రాజస్థాన్ యువ మంచ్ కేవ్ సింగ్,జబ్బర్ సింగ్,సంతోష్ శర్మ, శివకుమార్,హరిబాబు,జంజీరాల నాగరాజు,మెరుగు రమేష్,గోశాల అధ్యక్షులు దారం కుమారస్వామి, ఆర్గనైజేషన్ అధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బందును విజయవంతం చేయాలి

### - బంగ్లాదేశ్లో హిందువుల దాడులను ఖండించిన హిందూ సంఘాలు

**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు16:** బంగ్లాదేశ్ లో హిందువులపై కొనసాగుతున్న మారణకాండను నిరసిస్తూ హిందూ సంఘాలు శనివారం చేపట్టిన మానుకోట జిల్లా బందును విజయవంతం చేయాలని జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు గుండగాని వేణు పిలుపునిచ్చారు. శుక్రవారం మరిపెడ పట్టణంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ...బంగ్లాదేశ్ లో హిందువులపై ,హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు.హిందువులంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.నేటి జిల్లా బందుకు పట్టణంలోని అన్ని వర్గాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్,రేఖ రమేష్,బోనగిరి సురేష్,గర్రెపల్లి నగేష్,డాక్టర్ రాజు,పులి శ్రీను,వేంపటి లక్ష్మి నారాయణ,గూడూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఖబడ్దార్ కేటీఆర్ మాటలు వెనుకకు తీసుకో...

**- కేటీఆర్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు16:** ఖబడ్దార్ కేటీఆర్ మహిళలపై చేసిన వ్యాఖ్యలను వెనుకకు తీసుకో తీవ్ర మరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మండల కాంగ్రెసు నేతలు మండిపడ్డారు. గురువారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ తలపెట్టినమండల కేంద్రంలోని కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ నాయకులు మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ...మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖబర్దార్ బిడ్డ కేటీఆర్ జాగ్రత్త.నీ అహంకారపూరిత అనుచిత వ్యాఖ్యలు చేసి వారిని దూషించే విధంగా వారి ఆత్మ గౌరవాన్ని అగౌరపరిచే విధంగా యావత్ తెలంగాణ మహిళలు తలదించుకునే విధంగా అహంకారపూరితమైన అవహేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూన్నాం,శాసనసభ ఎన్నికల్లో గాని పార్లమెంటు ఎన్నికల్లో గాని బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి గుణపాఠం చెప్పిన వారి దుహంకారమైన మాటలు మానుకోవడం లేదని రానున్న రోజుల్లో కేటీఆర్ రోడ్ల మీదే తిరిగే పరిస్థితి కూడా ఉండదని మహిళలోకం నిన్ను ఎప్పటికీ క్షమించదని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,డీసిసీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా యువజన నేత వరిపల్లి పూర్ణ చందర్, గ్రామ శాఖ అద్యక్షులు రత్నాపురపు యాకయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంటు కుమ్మరికుంట్ల మౌనేందర్, తొర్రూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జిలకర యాలద్రి,నాయకులు తూళ్ల ప్రణయ్,కొమురెల్లి పులి, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాల తయారీ పూర్తి చేస్తాం

**- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం - మహబూబాబాద్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి హరిప్రసాద్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** ఓటర్ల జాబితాల తయారీ పూర్తి చేస్తామని త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందనీ మహబూబాబాద్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి హరిప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... పంచాయతీ రాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందనీ అన్నారు.కొత్త ఓటరు జాబితా తయారీ పూర్తయిన తర్వాత పంచాయతీరాజ్ సంస్థల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుకు సంబంధించి వెనుకబడిన తరగతుల కమిషన్ తన నివేదికను నిర్ణీత కాలవ్యవధిలో రూపొందిస్తుందని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీలు 461 ఉండగా కొత్తగా 26 ఉన్నాయన్నారు త్వరలో స్థానిక ఎల్లాక్షన్ లు నిర్వహిస్తామని చెప్పారు.

# శ్రీ భూ నీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వరలక్ష్మి వ్రత మహోత్సవలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఆగస్టు16:** నర్సంపేట పట్టణ కేంద్రంలోని భూ నీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో వరలక్ష్మి వ్రత మహోత్సవములు దేవాలయంలో ఉదయం 11 గంటలకు నుండి ప్రారంభమై వ్రత మహోత్సవము వైభవపీతంగా జరిగినది.భక్తులందరూ వచ్చి వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకుని వరలక్ష్మి,వ్రత కథను విని అమ్మవారికి వారి వారు తెచ్చినటువంటి షడ్రసోపేత మైనటువంటి ప్రసాదాలను ఆరగింపు చేసి ఒకరికొకరు మహిళలు వాయనం ఇచ్చుకుని వరలక్ష్మి ప్రసాదమును ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని అమ్మవారిని వేడుకళను తీర్థప్రసాదాలు తీసుకున్నారు.అనంతరం అమ్మవారి మహిమలు భక్తి తో పూజించాలని ఈ విషయాలను ఆలయ అర్చకులు శ్రీమాన్ సంపన్,ముడుంబై రామాఛార్య వివరించి స్వామి వారి తీర్థప్రసాద వితరన జరిపించారు. మహిళా భక్తులు వ్రత కళశములతో సుమారు 100 పైగా వచ్చారు.ఆలయ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి,కమిటీ సభ్యులు శ్రీనివాస్,దుబ్బా రమేష్, సుధాకర్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ..



**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు16:** రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రాజెక్టు మొదటి దశకు అవసరమైన రూ.12,500 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు.ఈ సమావేశంలో ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తెలుగు కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ కంభం పాటి రామ్మోహన్ రావు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎంపీలతో ఆయన విందు కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే రేపు(శనివారం) ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు కలవనున్నారు. కేంద్ర ప్రభుత్వ హామీ మేరకు ఏపీకి రావాల్సిన నిధులపై వారితో చర్చించనున్నారు. అలాగే అమరావతి అభివృద్ధి సహా ఏపీకి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారు.

# డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు.శుక్రవారం కమీషనర్,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి అధికారులతో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ నియంత్రణ,వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ మాట్లాడుతూ...జిల్లాలోని పలు ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాలతోపాటు,గ్రామీణ ప్రాంతాల్లోను డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని,డెంగ్యూ నియంత్రణ పై వైద్య ఆరోగ్య శాఖతోపాటు స్థానిక సంస్థలు చర్యలు తీసుకోవాలని అన్నారు.డ్రై డే కార్యక్రమాల వల్ల దోమల వృద్ధిని అరికట్ట వచ్చన్నారు. పరీక్షలు పెంచాలని,పాజిటివ్ వచ్చినచో, సంబంధికులు,చుట్టుప్రక్కల నమూనాలు సేకరించడం, నియంత్రణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు.ఫీవర్ సర్వే రెగ్యులర్ గా చేయాలన్నారు.సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటుచేసి,గ్రామాల్లో, వార్డుల్లో ఇంటింటికి తిరగడం,ప్రజల్లో అవగాహన కల్పించడం చేయాలన్నారు.నీరు నిల్వ లేకుండా చూడడం,యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టడం చేయాలన్నారు.వచ్చే 2-3 నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డెంగ్యూ తో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి, చికిత్స అందించాలన్నారు. వార్డులో 24 గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో సేకరించే నమూనాలు టి హబ్ కు, ప్రయివేట్ ఆసుపత్రుల నమూనాలు ఐడిఎస్పి ల్యాబ్ లకు పరీక్షలు చేయించాలని అన్నారు.ప్లేట్లెట్ కౌంట్ పై ప్రజల్లో భయం పోగొట్టి తగు చికిత్స అందించాలని అన్నారు. ప్లేట్లెట్, బ్లడ్ సరిపోవునంతగా అందుబాటులో ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు.కావాల్సిన మందులకు ఇండెట్ పంపాలన్నారు.మంజూరు పోస్టులు భర్తీ చేయాలన్నారు.అంతకుముందు కమీషనర్ కూసుమంచి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో రెఫరల్, అంబులెన్స్, డెలివరీ రిజిష్టర్లను తనిఖీ చేశారు.ఇడిడి లు వివరాలు అడిగి, రెగ్యులర్ గా పర్యవేక్షణ చేస్తున్నది అడిగారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుష్ ఓపి రోజువారి ఎంతమంది వస్తున్నది అడిగి తెలుసుకున్నారు.డెలివరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని,మెరుగైన సేవలు అందించి నమ్మకం పెంచాలని అన్నారు.వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకై పారిశుధ్యం,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ జిల్లా కలెక్టర్ తో కలిసి తనిఖీ చేశారు. రేడియాలజీ కేంద్రాన్ని పరిశీలించి, ఎంతమంది టెక్నీషియన్లు ఉన్నది,ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు.మామోగ్రఫి చేపడుతున్నది, ఎన్ని కేసులు చేసింది అడిగారు. పరీక్షల రిజిష్టర్ పరిశీలించారు.టీ హబ్ కేంద్రాన్ని పరిశీలించారు.డెంగ్యూ పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రోజువారి వస్తున్న పరీక్షల శాంపిల్స్, ఏ ఏ పరీక్షలకు ఎక్కువగా శాంపిల్స్ వస్తున్నది,టి హబ్ లో ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది, ఎంత వ్యవధిలో పరీక్షా ఫలితాలు అందజేస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం దానవాయిగూడెం లో క్షేత్ర స్థాయిలో పర్యటించి డ్రై డే కార్యాచరణ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి,వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ,దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని, నీటి నిల్వలో దోమలు వృద్ధి చెందుతాయని,నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.సీజనల్ వ్యాధులు రాకుండా స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని, వ్యాధులు వచ్చిన చోట వెంటనే చికిత్స అందించి,వ్యాపించకుండా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కమీషనర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...ప్రతి శుక్రవారం జిల్లాలో డ్రై డే ను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు.స్లమ్ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, వైద్య శిబిరాలు నిర్వహించడం చేయాలన్నారు.ప్రజల్లో సీజనల్ వ్యాధులపై అవగాహనకు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు,డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్,డిటీసీఓ డా.సుబ్బారావు,ఇంచార్జ్ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.సైదులు, డా.సీతారాం, ప్రోగ్రామ్ అధికారులు డా.చందు నాయక్,డా. రామకృష్ణ,మెడికల్ సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్,డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్,ఆర్ఎంఓ డా.రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 10 మంది ఐపీఎస్‌ల బదిలీ

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు16:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో 10 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. జులై-13న ఒకేసారి 37 మందిని ఐపీఎస్‌లను వివిధ జిల్లాలకు, విభాగాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.నెల వ్యధిలోనే ఇప్పుడు మరో 10 మంది అధికారులను బదిలీ చేసింది కూటమి సర్కార్. ఈ మేరకు శుక్రవారం రాత్రి అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసింది. పాలనలో ప్రక్షాళన తీసుకురావడానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు, ప్రమోషన్లు చేస్తున్నట్లు అర్థం చేసుకోవచ్చు. **బదిలీలు ఇలా.. ఏపీలో 10 మంది ఐపీఎస్‌ల బదిలీలు...** గ్రేహౌండ్స్ కమాండర్‌గా సుమిత్ సునీల్, అనంతపురం ఎస్పీగా జగదీశ్, సత్య ఏసుబాబు డీజీపీ ఆఫీస్‌కి అటాచ్, 16వ బెటాలియన్ కమాండెంట్‌గా మురళికృష్ణ, గుంతకల్లు రైల్వే ఎస్ఆర్‌పీగా రాహుల్ మీనా, విజయవాడ డీసీపీగా మహేశ్వర్ రాజ్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా నచికేత్ విశ్వనాథ్, చింతూరు ఏఎస్పీగా పంకజ్ కుమార్ మీనా,గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా సునీల్ షరాన్,పార్వతీపురం SDPOగా అంకిత మహవీర్‌ను చంద్రబాబు సర్కార్ బదిలీ చేయడం జరిగింది.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ ప్రణాళికలు

- 4 మండలాలు,6పీస్ లో విషజ్వరాల మీద క్యాంపులు
- ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు
- ఆగస్టు 10 నుంచి 25వరకు వైద్య ఉచ్చిత క్యాంపులు
- డిఎంఎచ్ఓ గుండల మురళీధర్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా వ్యాప్తంగా విషజ్వరాల మీద క్యాంపుల సర్వే నిర్వహిస్తోందనీ మహబూబాబాద్ జిల్లా డిఎంఎచ్ఓ గుండల మురళీధర్ తెలిపారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం 4 మండలాలు (బయ్యారం,గార్ల,కొత్తగూడెం,గంగారాం ),6పిఎస్ లలో ఇంటింటికీ వెళ్లి టైపాడ్,మలేరియాలకు టెస్తులు చురుకుగా నిర్వహిస్తున్నారనీ అన్నారు. మలేరియా,టైపాడ్ డెంగీలతో పాటు సీజనల్ వ్యాధులను కట్టడి చేయడానికి ప్రయత్నిస్తున్నామనీ అన్నారు.బాధితులకు అవసరమైన వైద్య పరీక్షలు,ల్యాబ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను సైతం పంపిణీ చేస్తామన్నారు.ఆదేవిధంగా ఫైలేరియా (బోదకాలు వ్యాధి) రాకుండా 2 సంవత్సరాలు పైబడిన చిన్న వారి నుండి పెద్దవారి వరకు అందరూ మందులు వాడలనీ సూచించారు.సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు వైద్య ఆరోగ్య సిబ్బంది అండగా నిలవడంలో భాగంగా జ్వర సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మరింత సమాచారం కోసం 9676621992 నెంబర్‌కి సంప్రదించాలని తెలిపారు.





# మరో సినిమాపై చిరు దృష్టి

కథానాయకుడు చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో సెట్స్‌పై గడుపుతున్న సంగతి తెలిసిందే. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే దీని తర్వాత చిరు చేయనున్న ప్రాజెక్ట్ ఏదన్నది అందరిలో ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే ప్రస్తుతం సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మోహన్‌రాజా దర్శకత్వంలో చిరు ఓ సినిమా చేసేందుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దీనికి బి.వి.ఎస్ రవి కథ అందిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ స్క్రిప్ట్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని.. ఈ ఏడాదిలోనే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారని వార్తలొస్తు న్నాయి. నిర్మాతగా చిరు తనయ సుస్మిత కొణిదెల వ్యవహరిం చనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత వచ్చే అవకాశముంది.

# అనిల్ రావిపూడితో వెంకటేశ్ సినిమా



వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్, దిల్‌రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'ఎఫ్2', 'ఎఫ్3' సినిమాల తర్వాత ఈ ముగ్గురి కాంబోలో వస్తున్న చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. ఈ సినిమా ఇటీవలే పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ చిత్ర సెట్లోకి వెంకటేశ్ అడుగు పెట్టారు. ఈ మేరకు చిత్ర బృందం ఓ మేకింగ్ వీడియోని పంచుకుంది. దీన్ని బట్టి ఈ ప్రస్తుత షెడ్యూల్‌లో వెంకీతో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై కుటుంబ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. తన అందమైన భార్య.. మాజీ ప్రియురాలు మధ్య జరిగే క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండనుంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీత మందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# ఆ.. సినిమా హిట్‌తో అటు ఎన్టీఆర్.. ఇటు బన్నీ హ్యాపీ!

సినీ పరిశ్రమలో పోటీతత్వం ఎలా వున్నా.. ఒకరి సినిమాలు విజయం సాధిస్తే.. మరొకరు అభినందనలు తెలపడం సహజమే. అయితే తాము నటించని సినిమాలు విజయం సాధించినా వాళ్లక ంటే ఎక్కువగా హ్యాపీగా ఫీలయ్యే సినిమాలు, ఆ సందర్భాలు చాలా అరుదుగా వస్తుంటాయి.. అలాంటి ఓ సందర్భమే ఇప్పుడు కథా నాయకుడు ఎన్టీఆర్, మరో కథానాయకుడు అల్లు అర్జున్ ది.ఆగస్టు 15న మూడు పెద్ద సినిమాల పోటీలో బరిలో నిలిచిన చిత్రం 'ఆయ్'. దాదాపు అందరూ కొత్తవాళ్లు, ఒకటి రెండు సినిమాల అనుభవం వున్న ఆర్టిస్టుల సినిమాలతో రూపొందించిన చిత్రమిది. పెద్ద సినిమాల బరిలో నిలిచిన ఈ చిత్రం ఫైనల్‌గా ఆగస్టు 15న విడుదలైన చిత్రాల్లో విజేతగా నిలిచింది.



# ఆర్ఆర్ఆర్‌లో రామ్‌చరణ్ నటన అదుర్స్

## - ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో ప్రశంసలు

భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో రామ్ చరణ్ , ఎన్టీఆర్‌లకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. పలువురు హాలీవుడ్ ప్రముఖులు గతంలో ఈ సినిమాను ప్రశంసించగా.. తాజాగా ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో.. రామ్ చరణ్‌ను మెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియోను ఆయన అభిమానులు షేర్ చేస్తున్నారు. దీంతో ఎక్స్‌లో 'ఆర్ఆర్ఆర్' పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఆర్ఆర్ఆర్'లో మెయిన్ హీరో రామ్ చరణ్ నటన అద్భుతం. ఎంట్రీ సీన్, ఎమోషనల్ సన్నివేశాల్లో బాగా నటించారు. యాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నారు' అని ప్రశంసించారు. ఎస్.ఎస్.రాజమౌళి ( దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా '2022లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.1300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆస్కార్ అవార్డుల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనుండగా.. అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తు న్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.




# తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రజిషా విజయన్

తనదైన నటనతో తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది రజిషా విజయన్. కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా నటించిన 'సర్దార్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెరకెక్కుతోన్న 'సర్దార్2'లోనూ రజిషా కీలక పాత్ర పోషిస్తోందని మేకర్స్ గురువారం ప్రకటించారు. ఆమెకు వెల్‌కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పిఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఎస్ జే సూర్య మరో ప్రముఖ పాత్ర చేస్తున్నాడు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోందని, భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నట్టు నిర్మాత తెలియజేశారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. రెండేళ్ల క్రితం వచ్చిన 'సర్దార్' సక్సెస్ అందుకోవడంతో సీక్వెల్‌పైనా అంచనాలు ఏర్పడ్డాయి.



# బాలివుడ్‌పై కన్నేసిన శ్రీలీల

కథల ఎంపికలో జోరు చూపిస్తోంది అందాల తార శ్రీలీల. ఇప్పటికే 'భగవంత్ కేసరి', 'గుంటూరు కారం' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైంది. బాలీవుడ్ కథానాయకుడు సిద్దార్థ్ మల్హోత్రా 'మిట్టి' అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. బల్వీందర్ సింగ్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో కథానాయికగా శ్రీలీల ఎంపికైనట్లు సమాచారం. 'కుటుంబ భావోద్వేగాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ కథ విన్న వెంటనే సిద్దార్థ్ సరసన నటించడానికి అంగీకారం తెలిపింది శ్రీలీల. ఈ చిత్రంతో తన బాలీవుడ్ ప్రయాణం ప్రారంభం కాబోతున్నందుకు చాలా ఉత్సాహంగా ఉందీమె. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా చిత్రీకరణను అక్టోబరులో మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'రాబిన్‌హుడ్', 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమాలతో బిజీగా ఉంది శ్రీలీల.



# సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో టబు

'కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను' అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంత మైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది.కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంతమైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఇందులోని తన పాత్ర గురించి కొన్ని ఆసక్తికర సంగతులను పంచుకుంది. ఇందులో సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రను పోషించడం మంచి అనుభవం. ఈ పాత్ర కోసం నన్ను సంప్రదించినప్పుడు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా అంగీకరించాను. బలమైన, తెలివైన, ఆకర్షణీయమైన పాత్ర ఇది. ఒక నటికి ఇలాంటి పాత్రల్లో నటించినప్పుడు చాలా సంతృప్తిగా ఉంటుంది. మునుపెన్నడూ ఇలాంటి భిన్నమైన పాత్రను పోషించలేదు. ఇది ఈ సిరీస్‌కే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇలాంటి ఓ గొప్ప కథతో ప్రేక్షకులను పలకరించడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది. మనిషి మనుగడకు ముప్పు తెచ్చే శక్తులతో హర్కొనెస్ సిస్టర్స్ ఎలా పోరాడారనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు.

